మార్కెట్‌కు సెలవు

జగిత్యాల టౌన్/మెట్‌పల్లి, మార్చి 6: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా జగిత్యాల, మెట్‌పల్లిలోని వ్యవసాయ మార్కెట్‌కు మూడు రోజులు సెలవు విధించినట్లు మార్కెట్ యార్డుల కార్యదర్శులు రాజశేఖర్, ఇంద్రసేనారెడ్డి బుధవారం తెలిపారు. ఈనెల 8,9,10 తేదీల్లో మార్కెట్‌లో క్రయ, విక్రయాలు జరగవని, 11న కొనుగోళ్లు యధావిధిగా కొనసాగుతాయని తెలిపారు.

రైతుల ధర్నా

జగిత్యాల రూరల్, మార్చి 6: నేషనల్ హైవే బైపాస్ రోడ్డు 3ఏ పబ్లిష్ అయిన విధంగానే అమలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలంలోని తిప్పన్నపేట, గోపాల్‌రావుపేట రైతులు జగిత్యాల-ధర్మపురి రహదారిపై బైఠాయించారు. కొందరు, అధికారులపై ఒత్తిడి తెచ్చి ప్లాన్‌ను మార్చివేశారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

రాయికల్, మార్చి 6: ఇటిక్యాల మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 7నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ఈనెల 11తో గడువు ముగుస్తుందన్నారు. ఏప్రిల్ 7న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. వివరాలకు 9912552338ను సంప్రదించాలని సూచించారు.

కుష్టు వ్యాధిని నివారించాలి

జగిత్యాల అర్బన్, మార్చి 6: కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి సత్వర చికిత్స అందించాలని డీఎంహెచ్‌వో పుష్పాల శ్రీధర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా సెప్రస్ ఇండియా, అమెరికన్ లెప్రసీ మిషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పీహెచ్‌సీ, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లోని లెప్రసీ నోడల్ అధికారులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో కలెక్టరేట్‌లో బుధవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ముగ్గురు విద్యార్థులు డిబార్

జగిత్యాల, మార్చి 6: ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు బుధవారం గణిత శాస్త్రం, జంతు శాస్త్రం, చరిత్ర పరీక్షలో జిల్లా వ్యాప్తంగా 4436 మంది విద్యార్థులకు 4313 మంది హాజరయ్యారు. కొడిమ్యాలలో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన ముగ్గురు విద్యార్థులను డిబార్ చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-AII
CHANGE OF NAME
★I Adlagatla Ajay Kumar, S/o. Nadipi Rajam, H.No. 3-89/2, Mohan Raopet (Village), Korutla (Mdl) Jagithyal (Dist), Pin: 505453, Telangana (State) changed my name as ADLAGATTA RAJESHAM S/O. ADLAGATTA NADIPI RAJAM.
NTK-316898
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కోరుట్లలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, నేతలు, జగిత్యాల మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఉచిత ఎల్ ఆర్ ఎస్ ఉత్త మాటేనా..?

- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- బీఆర్ఎస్ శ్రేణుల రాస్తారోకో

కోరుట్ల, మార్చి 6: ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో నెరవేరుస్తామని గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే హామీలను అమలు చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేపట్టాలని కోరుతూ బుధవారం బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులతో కలిసి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పినట్టుగా ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క ఎల్ఆర్ఎస్ డబ్బులు కట్టవద్దని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉచితంగా ఎల్ఆర్ఎస్ అమలు చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను మరిచి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల నుంచి డబ్బు వసూలు చేసేందుకు సిద్ధమైందని ఆరోపించారు. కోరుట్లలో 10 వేల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఎల్ఆర్ఎస్ ఎవరూ కట్టవద్దని సూచించారు. అనంతరం కమిషనర్ తిరుపతికి వినతిపత్రం అందజేశారు. నిరసనలో ఆర్బీఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజేశ్, మైనార్టీ పట్టణాధ్యక్షుడు ఫహీం, కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, సత్యం, గంగాధర్, నాయకులు సునీల్, అన్వర్, సందయ్య, అతిక్, నగేశ్, నర్సారెడ్డి, భాస్కర్‌రెడ్డి, వినోద్‌కుమార్, కుమారస్వామి, గంగాధర్, భూమయ్య, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

అప్పుడు ఉచితమని.. ఇప్పుడేమో ఫీజులా?

జగిత్యాల అర్బన్, మార్చి 6: ఎలాంటి ఫీజులు లేకుండా ఓపెన్ ప్లాట్లను క్రమబద్ధీకరిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి ఫీజులు వసూలు చేయడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఎల్ఆర్ఎస్‌కు ఫీజులు వసూలు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం బీఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. జగిత్యాల మున్సిపల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న 8వేల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను తక్షణమే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్‌కు ఎలాంటి ఫీజులు తీసుకోకుండా అమలు చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజే శారు. నిరసనలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్లు శ్రీకాంత్, రామ్‌కుమార్, శివకేసరి బాబు, రమేశ్, నవీన్, నారాయణరెడ్డి, రాజేశ్, నాయకులు సురేశ్, మల్లేశం, శ్రీనివాస్, జగన్‌మోహన్‌రెడ్డి, ప్రవీణ్, శంకర్, రవి, శేఖర్, గిరి, కోటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా క్రమబద్ధీకరించాలి

మెట్‌పల్లి, మార్చి 6: ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెట్‌పల్లిలోని శాస్త్రి చౌరస్తాలో జాతీయ రహదారిపై బీఆర్ఎస్ శ్రేణులు ఎల్ఆర్ఎస్‌కు వ్యతిరేకంగా రాస్తారోకో చేశారు. ఎల్ఆర్ఎస్ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై పెను భారం మోపుతుందని ఆరోపించారు. ఎల్ఆర్ఎస్ ధ్రువపత్రాలను అర్జీదారులకు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మోహన్‌కు అందజేశారు. రాస్తారోకోలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు చంద్రశే ఖర్‌రావు, సీనియర్ నాయకుడు సత్యనారాయణ, కౌన్సిలర్లు గంగాధ ర్, మన్నెఖాన్, లంక గంగాధర్, కిషోర్, మున్సిపల్ కో ఆప్షన్ మాజీ సభ్యుడు సంజీవ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రమేశ్, ప్రవీణ్, భరత్, శ్రీనివాస్, అర్జున్, శివ, షేక్ నవాబ్, జావిద్ పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలి

ధర్మపురి, మార్చి 6: రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని జాతీయ రహదారిపై బైఠాయించారు. దీంతో ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఎస్ఐ ఉదయ్‌కుమార్, సిబ్బంది చేరుకొని ఆందోళనను విరమింపజేశారు. నిరసనలో మున్సిపల్ చైర్‌పర్సన్ సత్తెమ్మ, వైస్ చైర్మన్ రామన్న, కౌన్సిలర్లు విజయలక్ష్మి, కార్తీక్, సయ్యద్ యూనుస్, వేణు, అశోక్, ఏఎంసీ మాజీ చైర్మన్ రాజేశ్‌కుమార్, నాయకులు సునీల్‌కుమార్, శ్యాంసుందర్, శేఖర్, మహేశ్, సాంబమూర్తి, రాజేశ్, శేఖర్, విజయ్ తదితరులు ఉన్నారు.

మెట్‌పల్లి, ధర్మపురిలోని జాతీయ రహదారులపై రాస్తారోకో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

నిజాం షుగర్ ఫ్యాక్టరీని పునఃప్రారంభిస్తాం

- ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ చైర్మన్, మంత్రి శ్రీధర్ బాబు
- మల్లాపూర్ మండలం ముత్యంపేటలో ఫ్యాక్టరీ పరిశీలన
- చక్కెర రైతులతో ముఖాముఖి

మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

జగిత్యాల, మార్చి 6 (నమస్తే తెలంగాణ): ఎన్ని ఇబ్బందులు, అడ్డంకులు ఎదురైనా ఇచ్చిన హామీ మేరకు నిజాం షుగర్ ఫ్యాక్టరీని పునఃప్రారంభిస్తామని, చెరుకు రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతామని నిజాం చక్కెర ఫ్యాక్టరీల పునరుద్ధరణ కమిటీ చైర్మన్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ సభ్యుల బృందంతో కలిసి చైర్మన్ శ్రీధర్‌బాబు మల్లాపూర్ మండలం ముత్యంపేట శివారులోని నిజాం చక్కెర ఫ్యాక్టరీని పరిశీలించారు. రైతులతో ముఖాముఖి చర్చావేదికను నిర్వహించారు. అంతకు ముందు జగిత్యాలలోని ఓ గెస్ట్‌హౌస్‌లోనూ మాట్లాడారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని పునఃప్రారంభించడంతో పాటు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని దీన్ని విలువ ఆధారిత పరిశ్రమగా ముందుకు తీసుకెళ్తామని వెల్లడించారు. చర్చా వేదికలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్, కోరుట్ల, జగిత్యాల ఎమ్మెల్యేలు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, డాక్టర్ సంజయ్ కుమార్, మేడిపల్లి సత్యం, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్, కలెక్టర్ యాస్మిన్ బాషా, ఆర్డీవో శ్రీనివాస్, జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, నాయకులు పాల్గొన్నారు.

చక్కెర ఫ్యాక్టరీని ఎప్పుడు ప్రారంభిస్తరో చెప్పండి?

జీవన్‌రెడ్డి మాట్లాడుతుండగా వేదిక మెట్లపై నిరసన తెలుపుతున్న చెరుకు రైతు ఉత్పత్తిదారుల సంఘ అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి, నాయకులు

మెట్‌పల్లి/మల్లాపూర్, మార్చి 6: ''అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే చెప్పినట్లుగా నిజాం చక్కెర ఫ్యాక్టరీల పునరుద్ధరణ కోసం సభా కమిటీని వేసిన్రు బాగానే ఉంది. కానీ, ఫ్యాక్టరీని ఎప్పుడు ప్రారంభిస్తారో చెప్పండి. గత కాంగ్రెస్ పాలనలో ఇదే విధంగా సభా సంఘం వేసి కాలయాపన చేశారు తప్ప అప్పటి ప్రభుత్వం స్వాధీనం చేసుకోలేదు. రానున్న మూడు నెలల్లో చెరుకు పంట వేసేందుకు అనువుగా ఉంటది. మరీ ఫ్యాక్టరీని ఎప్పటి నుంచి ప్రారంభిస్తారో ఖచ్చితమైన సమయం ప్రకటిస్తే అందుకు అనుగుణంగా మేం చెరుకు పంట సాగుకు ఏర్పాట్లు చేసుకుంటాం' అని చెరుకు ఉత్పత్తిదారుల సంఘం నాయకులు పునరుద్ధరణ కమిటీ ఎదుట తేల్చి చెప్పారు. ఫ్యాక్టరీ ఆవరణలో రైతులతో నిర్వహించిన ముఖాముఖి చర్చా వేదికలో సభ్యులను ప్రశ్నించారు. దీంతో పునరుద్ధరణ కమిటీ నుంచి స్పష్టమైన హామీ రాకపోగా త్వరలో ప్రారంభిస్తామంటూ స మాధానం దాటవేయడం గమనార్హం.బ్యాంకులో తాక ట్టు పెట్టిన నిజాం చక్కెర ఫ్యాక్టరీల ఆస్తులను విడిపించాలంటే వందల కోట్లు చెల్లించాల్సిందే. అప్పుడే ఫ్యాక్ట రీ పునఃప్రారంభించడం సాధ్యమవుతుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం అంత సొమ్ము చెల్లించేనా?అది ఇప్ప ట్లో సాధ్యమేనా? అన్నది రైతుల్లో అప్పుడే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కాగా ముత్యంపేట చక్కెర కర్మాగారం తెరిపించడానికి ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసిన చెరుకు రైతు ఉత్పత్తిదారుల సంఘం నాయకులకు చేదు అనుభవం ఎదురైంది. రైతులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో చర్చా వేదిక పైకి కనీసం చెరుకు రైతు ఉత్పత్తిదారులు సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డితో పాటు సంఘం నాయకులను ఆహ్వానించలేదు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన చెరుకు రైతుల ఉత్పత్తిదారుల సంఘ నాయకులు వేదిక మెట్లపై కూర్చొని కొంతసేపు నిరసన తెలిపారు.

తాగు, సాగు నీటి కొరత రాకుండా చర్యలు

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్
- జగిత్యాల రూరల్ మండల సర్వసభ్య సమావేశం

జగిత్యాల రూరల్, మార్చి 6: భూగర్భజలాలు అడుగంటి పోతున్నాయని, వేసవిలో గ్రామాల్లో తాగు, సాగు నీటి కొరత రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అధికారులకు సూచించారు. జగిత్యాల రూరల్ మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ మహేశ్ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం నిర్వహించారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..యూరియా కొరత రాకుండా చూడాలన్నారు. మండల వ్యవసాయ అధికారి నిత్యం గైర్హాజర్ కావడం వల్ల సరైన సమాచారం లేదన్నారు. 60శాతం మంది రైతుల ఖాతాల్లో మాత్రమే పంట పెట్టుబడి వేశారన్నారు. ఉపాధి హామీ నత్తనడకన నడుస్తుందన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ.. వరి పంట ప్రస్తుతం పొట్టదశలో ఉందని అధికారులు పొలాలకు నీళ్లు ఇచ్చి పంటలు పండేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో ఎంపీడీవో రమాదేవి, తహసీల్దార్ రామ్మోహన్, ప్యాక్స్ చైర్మన్లు మైపాల్ రెడ్డి, సందీప్‌రావు, సూపరింటెండెంట్ గంగాధర్, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

దళితుల అభ్యున్నతికి గత ప్రభుత్వం చొరవ

జగిత్యాల, మార్చి 6: దళితుల అభ్యున్నతికి కేసీఆర్ ప్రభుత్వం చొరవ చూపిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల అర్బన్ మండలం మోతెలోని అంబేద్కర్ కూడలిలో డాక్టర్ సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తదితరులు అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మహేశ్, ఎంపీటీసీ రాజశేఖర్‌రెడ్డి, నాయకులు స్వప్నారాజేశ్వరరెడ్డి, గంగాధర్, సురేందర్ రావు, ఆనంద్‌రావు, భిక్షపతి, ముత్తు, వెంకటేశ్, బాలే శంకర్, దూమల రాజ్‌కుమార్, శేఖర్, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కృషి

- స్థానిక ఎమ్మెల్యేగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో సభ్యుడిగా అవకాశం ఇవ్వాలి
- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

మల్లాపూర్, మార్చి 6: రాజకీయాలకు అతీతంగా ముత్యంపేట చక్కెర కర్మాగారం పునరుద్ధరణ కోసం తమ వంతు కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల భరోసా ఇచ్చారు. బుధవారం మండలంలోని ముత్యంపేట చక్కెర కర్మాగారం ఆవరణలో మంత్రి శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన చెరుకు రైతుల ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ ప్రాంత చెరుకు రైతులు కార్మికుల కష్టసుఖాలు తెలుసని, వంద శాతం కర్మాగారం పునరుద్ధరణకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. మాజీ సీఎం కేసీఆర్ గతంలో కర్మాగార పునరుద్ధరణ కోసం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నాయకత్వంలో ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పినట్లు గుర్తు చేశారు. 2004లో ఈ చక్కెర కర్మాగారం పునరుద్ధరణ కోసం వేసిన శాసన సభ సంఘం కమిటీలో అప్పటి ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములుకు చోటు ఇవ్వలేదని ప్రస్తుతం వేసిన కమిటీలో సైతం స్థానిక ఎమ్మెల్యేగా కమిటీ సభ్యుడిగా తనకు అవకాశం ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా కమిటీలో తనకు చోటు కల్పించి కర్మాగారం పునరుద్ధరణకు ప్రభుత్వం త్వరగా చర్యలు తీసుకోవాలని కోరారు.

చెరుకు సాగుపై రైతుల ఆసక్తి

- ఫ్యాక్టరీ పునరుద్ధరణకు చర్యలు
- ఎన్నికల స్టంట్‌గా ఉండొద్దు
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

మాట్లాడుతున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

మెట్‌పల్లి, మార్చి 6: నిజాం చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరణకు త్వరగా చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మల్లాపూర్ మండలం ముత్యంపేట నిజాం చక్కెర ఫ్యాక్టరీ ఆవరణలో ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ సభ్యుల బృందం రైతులతో ముఖాముఖి చర్చావేదికలో మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి పాల్గొని మాట్లాడారు. చెరుకు పంట సాగుకు రైతులు ముందుకు వస్తున్నారని, సరైన మద్దతు ధర, సాగుకు అవసరమైన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అని, ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీని ప్రైవేట్ యాజమాన్యం బంద్ చేసినప్పటికీ చెరుకు రైతులకు నష్టం జరగవద్దనే ఉద్దేశంతో కామారెడ్డి చక్కెర ఫ్యాక్టరీకి చెరుకును క్రషింగ్‌కు తరలించేందుకు రైతులకు ట్రావెలింగ్ చార్జి, మద్దతు ధరను ఇచ్చేందుకు కేసీఆర్, కవిత కృషి చేశారని గుర్తు చేశారు. చెరుకు రైతులకు న్యాయం జరిగేలా త్వరగా ప్రైవేట్ భాగస్వామ్యం నుంచి విముక్తి కల్పించి, రాష్ట్ర ప్రభు త్వం స్వాధీనం చేసుకుని నిజాం చక్కెర ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించాలన్నారు. పునరుద్ధరణ జరిగితే తాను కూడా చెరుకు సాగుకు ముందు కు వస్తానని, జగిత్యాల ప్రాంత రైతులు సైతం చెరుకు పంటను సాగు చేసేందుకు ఆసక్తిగా ఎ దురు చూస్తున్నారన్నారు. ఎన్నికల స్టంట్‌గా మార్చకుండా ప్రభుత్వం పునరుద్ధరణకు చర్య లు తీసుకుంటుందని ఆశిస్తున్నానని పేర్కొన్నా రు. ఎమ్మెల్యే వెంట ప్యాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, సందీప్ రావు, బీఆర్ఎస్ నాయకులు రవీందర్‌రావు, ముకుందం, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మానవత్వం

- రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మహిళకు చికిత్స

మెట్‌పల్లి రూరల్, మార్చి 6: ప్రజాసమస్యల పరిష్కారంలో బిజీగా ఉంటూనే ఆపదకాలంలో వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తున్నారు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల. బుధవా రం మల్లాపూర్ మండలం ముత్యంపేట చక్కెర కర్మాగారం పునరుద్ధరణ కోసం మంత్రి శ్రీధర్‌బాబు నిర్వహించిన సమావేశానికి హాజరైన ఆయన మెట్‌పల్లికి తిరిగివస్తున్నారు. వేంపేట వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మహిళను చూసి వెంటనే వాహనం దిగారు. స్వయంగా వెద్యుడైన ఆయన ప్రాథమిక చికిత్స అందించి దగ్గరుండి '108'లో దవాఖానకు పంపించి మానవత్వాన్ని చాటారు. ఆపద కాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యేకు మహిళా కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.

కోరుట్ల, మార్చి 6: గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీలు అందిస్తున్న సేవలు అభినందనీయమని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అన్నారు. పట్టణంలో ఆర్ఎంపీ, పీఎంపీల సంఘం భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బుధవారం భూమి పూజ చేశారు. అనంతరం ఆర్ఎంపీలు ఎమ్మెల్యేను సత్కరించారు.

మహిళకు ప్రాథమిక చికిత్స అందిస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే

జర్మనీలో నర్సింగ్ కోసం స్పెషల్ డ్రైవ్

జగిత్యాల రూరల్, మార్చి 6: జర్మనీలో ఉపాధి కోసం అర్హత కల్గిన నర్సింగ్ సిబ్బందికి శిక్షణ, నియామకం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఉపాధి కల్పన జిల్లా అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 11న మినీ ఆడిటోరియం, సికింద్రాబాద్‌లోని గాంధీ మెడికల్ కళాశాలలో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 21 నుంచి 38 ఏండ్లలోపు వయసు గల బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం అభ్యర్థులకు నర్సింగ్ కేర్ అవకాశాలు ఉన్నాయన్నారు. ఆసక్తి గలవారు 9908830438, 6302292450 నంబర్లలో సంప్రదించాలన్నారు.

బీటులో దినుసుల కొనుగోళ్లు

జగిత్యాల టౌన్, మార్చి 6: జగిత్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం మక్కలకు క్వింటాలుకు రూ. 2,035 - 2,250 చొప్పున ధర పలికిందని మార్కెట్ కార్యదర్శి రాజశేఖర్ తెలపారు. ఎంటీయూ 1010 రకం ధాన్యానికి రూ.1,711, హెచ్ఎంటీ రూ. 3,051, జైశ్రీరాం రూ.3012, అనుములు రూ.4059 -6890, కందులు రూ.7300 -9430, చిక్కుళ్లు రూ.4559 -4559, నువ్వులు రూ.12,889-12,889, పెసర్లు రూ.5555, అలసందలు రూ. 7889, మినుములు రూ. 5000, పసుపు గోల రూ.7401 - 10511, పసుపు కాడి రూ. 5601 -11,111 ధర లభించిందన్నారు.

'మున్సిపల్'ను బహిష్కరించిన బీఆర్ఎస్

జగిత్యాల అర్బన్, మార్చి 6: జగిత్యాల మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని బీఆర్ఎస్ కౌన్సిలర్లు బహిష్కరించారు. మున్సిపల్ సమావేశానికి సంబంధించిన ఎజెండాను కౌన్సిల్ సభ్యులకు 24 గంటల ముందుగా అందజేయాలని నిబంధన ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం ఎజెండాను అందజేశారు. దీంతో అధికారుల తీరును నిరసిస్తూ బీఆర్ఎస్‌కు చెందిన కౌన్సిలర్లు నిరసన వ్యక్తం చేసి కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేసి సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు.

కొత్తపేట నాగాలయం బోర్డు పేరుపై వివాదం

రాయికల్, మార్చి 6: కొత్తపేట నాగాలయం బోర్డుపై పేరు విషయంలో బుధవారం ఆలయం వద్ద కొత్తపేట, వడ్డెరకాలనీ గ్రామస్తుల మధ్య వివాదం నెలకొన్నది. నాగాలయం బోర్డుపై కొత్తపేట గ్రామం పేరుతో పాటు వడ్డెర కాలనీ గ్రామం పేరు కూడా ఉండాలనడంతో వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో ఆలయం వద్దకు రెండు గ్రామాల ప్రజలు భారీగా చేరుకోవడంతో పోలీసులు, రెవెన్యూ అధికారులు అక్కడికి చేరుకొని వారిని శాంతింపజేశారు. జగిత్యాల రూరల్ సీఐ ఆరిఫ్ అలీ ఖాన్, ఎస్ఐ అజయ్, తహసీల్దార్ ఖయ్యూం రెండు గ్రామాల ప్రజలతో సమావేశం నిర్వహించారు. దేవాదాయ శాఖ, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన మాజీ సర్పంచ్

కవితకు చిత్ర పటాన్ని అందజేస్తున్న అభిలాష్

మేడిపల్లి, మార్చి 6: హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో గల నివాసంలో కల్వకుంట్ల కవితను బుధవారం కొండాపూర్ గ్రామ మాజీ సర్పంచ్